www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

**ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత**

**టిడిపి యువ నాయకుడు సింగారెడ్డి శివకృష్ణారెడ్డి**



**వేంపల్లె,జూన్16.అక్షర టైమ్స్:-** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రారంభమైన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి యువ నాయకుడు సింగారెడ్డి శివకృష్ణారెడ్డి (బుజ్జి) పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పట్టణంలో ఇంటింటికి వెళ్లి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని సింగారెడ్డి శివకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా శివకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, జూలై 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా చూడటంతో పాటు, మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, చిరునామా మార్చుకున్న వారి వివరాలను సవరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఓటర్లు తమకు అందజేసిన లెక్కింపు పత్రాలను పూర్తిగా నింపి అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని కోరారు. అలాగే పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాలను పరిశీలించి, ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సవరించుకోవాలని సూచించారు. ఇంటింటికి వచ్చే బీఎల్ఓలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని, ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావచ్చని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటర్ల పాత్ర కీలకమని శివకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అర్హులైన ఒక్కరు కూడా ఓటరు నమోదు ప్రక్రియకు దూరంగా ఉండకూడదని, ప్రతి కుటుంబం బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# అమెరికా విమాన ప్రమాదంలో కౌతాళం వాసి దుర్మరణం..







**కౌతాళం,జూన్16.అక్షర టైమ్స్:-** అమెరికాలో జరిగిన ఒక ఘోర విమాన ప్రమాదంలో కర్నూలు జిల్లా మండల కేంద్రమైన కౌతాళం సమీపంలోని రాజనగర్ క్యాంపుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు సుబ్రమణ్యం రాజు కుమారుడు దాట్ల సాయి కార్తీక్ వర్మ మృత్యువాత పడ్డారు.ఆదివారం జరిగిన ఈ ప్రమాద విషయం సోమవారం తెలుసుకున్న సుబ్రమణ్యం రాజు సోమవారం అర్ధరాత్రికి హుటాహుటిన భీమవరం చేరుకున్నట్లు ఆయన ఫోన్లో మంగళవారం వివరించారు. సుబ్రమణ్యం రాజు కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి.కాగ గత 2023లో కుంబలనూరు క్యాంపుకు చెందిన సూరిబాబు మనవరాలు జాహ్నవి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన దాట్ల సాయి కార్తీక్ వర్మ ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా,భీమవరం ప్రాంతానికి చెందినవారు.ఉన్నత చదువుల కోసం కొన్ని సంవత్సరాల క్రితమే ఆయన అమెరికాకు వెళ్లారు.అక్కడ ఎంతో కష్టపడి చదివి ఇటీవలే తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ మిస్సోరీ' నుండి కార్తీక్ వర్మ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.చదువు పూర్తయిన తర్వాత మంచి కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సంపాదించి,ప్రస్తుతం కాన్సాస్ రాష్ట్రంలో నివసిస్తున్నారు. వీకెండ్ ఆదివారం సరదాగా గడపడానికి లేదా స్కైడైవింగ్ సాహస క్రీడలో పాల్గొనడానికి వెళ్లిన సమయంలో ఈ దారుణం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. కెరీర్‌లో ఇప్పుడిప్పుడే ఎదుగుతూ తల్లిదండ్రులకు అండగా ఉంటాడనుకున్న కొడుకు ఇలా విగతజీవిగా మారడంతో భీమవరంలోని ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిన విమానం అధికారులు, అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం పసిఫిక్ ఏరోస్పేస్ పీ750 రకానికి చెందిన ఒక స్కైడైవింగ్ విమానం మిస్సోరీలోని బట్లర్ మెమోరియల్ ఎయిర్‌పోర్ట్ నుండి టేకాఫ్ అయ్యింది. అయితే గాల్లోకి లేచిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం లేదా మరేదైనా కారణం చేత విమానం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ విమానంలో పైలట్‌తో పాటు 11 మంది స్కైడైవర్లు ప్రయాణిస్తున్నారు. ప్రమాదం యొక్క తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో విమానంలో ఉన్న 12 మంది అక్కడికక్కడే మరణించినట్లు మిస్సోరీ స్టేట్ హైవే పట్రోల్ స్థానిక అత్యవసర నిర్వహణ అధికారులు అధికారికంగా ధృవీకరించారు.

**దర్యాప్తు ప్రారంభించిన అంతర్జాతీయ సంస్థలు**

ఈ ఘోర ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ , నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ సంయుక్తంగా రంగంలోకి దిగి దర్యాప్తును ప్రారంభించాయి. "విమానం రన్‌వే వీడిన కొద్ది నిమిషాలకే కంట్రోల్ రూమ్‌తో సంబంధాలు తెగిపోయాయి. సాంకేతిక లోపమా వాతావరణ పరిస్థితులా లేక పైలట్ తప్పిదమా అనే కోణాల్లో పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నాం" అని విచారణ అధికారులు తెలిపారు.బ్లాక్ బాక్స్ ,విమాన శకలాలను సేకరించి ల్యాబ్‌కు తరలించారు.తెలుగు సంఘాల దిగ్భ్రాంతి సోషల్ మీడియాలో నివాళులు కార్తీక్ వర్మ అకాల మరణ వార్త వినగానే అమెరికాలోని తెలుగు సంఘాలు తానా,నాటా,స్థానిక ప్రవాస భారతీయులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.కార్తీక్ భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా భారతదేశానికి, ముఖ్యంగా ఆయన స్వగ్రామమైన భీమవరానికి పంపించడానికి అవసరమైన ఏర్పాట్లను, రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులను తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు ముమ్మరం చేశారు. ఫేస్‌బుక్,లింక్డ్ఇన్, ఎక్స్ వేదికగా కార్తీక్ వర్మ స్నేహితులు ఆయనతో ఉన్న జ్ఞాపకాలను పంచుకుంటూ సంతాపం తెలుపుతున్నారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఒక యువ టెక్కీ జీవితం ఇలా అర్ధాంతరంగా ముగిసిపోవడం రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాద ఛాయలను మిగిల్చింది.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ఇంటింటా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య



**కౌతాళం,జూన్16.అక్షర టైమ్స్:-** నిన్నటి రోజున నుండి కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం నిర్వహించిన(సర్) ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల ఇంటింటా సర్వే కార్యక్రమంలో ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి పిలుపు మేరకు మంగళవారం రోజున గోతులదొడ్డి గ్రామంలో గ్రామ బూత్ లెవెల్ అధికారులు మరియు మా తెలుగుదేశం కుటుంబ సభ్యులు బూత్ కన్వీనర్ లతో కలిసి ప్రతి ఓటర్ సమస్యలను విని పరిష్కారం చూపుతూ, దీని ద్వారా అక్రమ, డూప్లికేట్ ఓట్లను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా ఈరోజు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్కే గోవిందు, అధికారులు,గ్రామ తలారి,రఘు, మచ్చా,దుర్గయ్య మొదలగు వారు పాల్గొనడం జరిగినది

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

**అమెరికా ఇరాన్ శాంతి ఒప్పందం హర్షణీయం**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా" ఎన్. తులసి రెడ్డి**



**వేంపల్లె,జూన్16.అక్షర టైమ్స్:-** అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గిన నేపథ్యంలో దేశంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, కమర్షియల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ పరిస్థితులను కారణంగా పేర్కొంటూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.8 చొప్పున పెంచిందని విమర్శించారు. అలాగే వంటగ్యాస్ సిలిండర్‌పై రూ.89, కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌పై రూ.1,390 వరకు పెంచినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా--ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదరడంతో ముడిచమురు ధరలు గణనీయంగా తగ్గాయని, ఈ నేపథ్యంలో పెంచిన ఇంధన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అమెరికా--ఇరాన్ దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదరడం, యుద్ధం ముగియడం ప్రపంచ శాంతికి దోహదపడే హర్షణీయ పరిణామమని తులసిరెడ్డి స్వాగతించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కదిరి ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష ఎకరాల ప్రభుత్వ భూమిని దోచుకున్న ఘనత రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి,ఎంపీతో రాజంపేట నియోజకవర్గ వైసిపి నేతలకే దక్కుతుంది

**టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట,జూన్16.అక్షర టైమ్స్:-** కడప జిల్లా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి ఎన్నికల అఫిడవిట్ అంతా తప్పుల తడికేనని వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాధ్ రెడ్డి పై రాజంపేట టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఫైర్ అయ్యారు. వైసీపీ ఎమ్మెల్యే అకేపాటి అమర్నాధ్ రెడ్డి ఎన్నికల అఫిడవిట్ లో ఆస్తులు దాచారని జగన్ మోహన్ రాజు ఆరోపించారు.రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి , మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి , ఎంపీ తో పాటు మొత్తం వైసీపీ నాయకులు లక్ష ఎకరాల ప్రభుత్వ భూమిని దోచుకున్నారని టీడీపీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు అన్నారు.రాజంపేట మండలం 1277-2 లో ఆకేపాటి తన భార్య పేరుతో ఉన్న 4 ఎకరాల భూమిని ఎన్నికల అఫిడవిట్ లో ఎందుకు చూపించలేదని ఆయన ప్రశ్నించారు. రాజంపేట మండలం మందపల్లి లోని 814-3 లో 4 ఎకరాలు 56-9 లో 2.35 ఎకరాలు వైసీపీ ఎమ్మెల్యే అమర్నాధ్ రెడ్డి అక్రమంగా వెబ్ పోర్టల్ లో ఎక్కించుకున్నాడని జగన్ మోహన్ రాజు ఆరోపించారు.రాజంపేట నియోజకవర్గ ప్రజలను, ఎన్నికల కమిషన్ ను ఆకేపాటి మోసం చేసి తప్పుడు అవిడవిట్ సమర్పించిన ఆకేపాటి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల కమిషన్ కు ఆకేపాటి అక్రమాల పై పిర్యాదు చేస్తామని తెలిపారు.

# శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం



**చక్రాయపేట,జూన్16.అక్షర టైమ్స్:-** రాయలసీమలో ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి వేంపల్లెకు చెందిన తుమ్మలూరు వెంకటయ్య దంపతులు, మనవడు వెంకట మోహిత్‌తో పాటు కుటుంబ సభ్యులు కలిసి రూ.50,116 నగదును విరాళంగా అందజేశారు. మంగళవారం దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సి. విశ్వనాథ్, దేవస్థాన చైర్మన్ కల్లూరి వెంకటస్వామి చేతుల మీదుగా రూ.50,116 విరాళాన్ని అందజేశారు. అనంతరం దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. నిత్యాన్నదాన పథకానికి భక్తులు ముందుకు రావడం అభినందనీయమని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

# ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం






**గోస్పాడు, జూన్ 17. అక్షర టైమ్స్:-** గోస్పాడు గ్రామంలో మండల వ్యవసాయాధికారి స్వప్నికా రెడ్డి అధ్యక్షతన కేత్ బచావో అభయాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ నీలిమ మరియు ఫరీదా మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని, సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమమని రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడటమే దీని ముఖ్య ఉద్దేశం అని చెప్పారు , మరియు ఎల్లినో ప్రభావం దృష్టిలో ఉంచుకొని రైతులు జొన్న, వరిలో నూతన వెరైటీ లు వెయ్యాలని తక్కువ కాలంతో అధిక దిగుబడులు వచ్చే రకాలను వేయాలని శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలని తెలియజేశారు, మరియు జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ చెన్నయ్య మాట్లాడుతూ నేల లో సేంద్రీయ కర్బన శాతం తగ్గుతుందని పంట అవశేషాలను భూమిలోనే కలియ దున్నడం వలన నేల ఆరోగ్యం కాపాడటమే కాకుండా అవసరమైన సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఆళ్లగడ్డ ఏడిఏ విజయ శేఖర్ మాట్లాడుతూ.. ఏపీఎయిమ్స్ ఆపు ప్రతి రైతు వాడాలని, రైతుకు ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రామకృష్ణ ,కీర్తి అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీధర్ ,ఉష రైతులు పాల్గొన్నారు.


# కోటపాడు సచివాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన డిఎల్డివో శివారెడ్డి


**సచివాలయ సిబ్బందికి స్ట్రాంగ్ వార్నింగ్**



**సిరివెళ్ల,జూన్16.అక్షర టైమ్స్:-** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామ సచివాలయాన్ని డి.ఎల్.డి.వో అధికారి శివారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో సమావేశమై కార్యాలయంలో జరుగుతున్న వివిధ సేవలు ప్రజల విన్నపాలపట్ల సచివాలయ సిబ్బందికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు కొందరు సిబ్బంది కంప్యూటర్లో అప్లికేషన్ కోసం చేతివాటం ప్రదర్శిస్తూ జీతం కాకుండా అదనంగా సంపాదిస్తున్నారని విమర్శలు అధికంగా వినిపిస్తున్న నేపథ్యంలో ఆయన తనిఖీ చేసినట్లు తెలియజేశారు అనంతరం అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ రికార్డులను పరిశీలించిన ఆయన, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించాలని సిబ్బందికి సూచించారు. విధుల నిర్వహణలో అవినీతికి బంధు ప్రీతికి ప్రలోభాలకు నాటు కోళ్లు ఫుల్ బాటిల్లు అంటూ సచివాలయ సిబ్బంది గోల్మాల్ విధంగా ప్రవర్తించకుండా నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సిరివెళ్ల ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, డిప్యూటీ ఎంపీడీవో అశ్వినీకుమార్ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి చింత తోపు స్థలన్ని కాపాడండి సారూ





| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|
| 272 | 2.3800 | 2.3800 | 0.0000 | ప్రభుత్వ భూమి | 0.00 | తోపు | వర్షించనివి | 2.3800 |

**పుల్లంపేట,జూన్16.అక్షర టైమ్స్:-** కలెక్టర్ సారు కబ్జాదారుల నుండి చింత తోపు స్థలన్ని కాపాడండి.చింతతోపు స్థలన్ని కబ్జా చేసిన ముద్దా బాబుల్ రెడ్డి అనుచరులు. కబ్జాదారుల కు తాళం వెస్తు, సహాయం చేస్తున్న పుల్లంపేట రెవిన్యూ ఆర్ ఐ. అశ్వార్ర్.తిరుపతి జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, పుల్లంపేట మండలం, అనంత సముద్రం పంచాయతీ మరియు గ్రామం పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 272 లో 2 - 38 సెంట్లు చింతతోపు స్థలం ఉంది. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మరియు పుల్లంపేట మండలం ఎంపీపీ మరియు అనంతసముద్రం గ్రామవాసి అయినా ముద్దా వెంకట సుబ్బారెడ్డి బాబుల్ రెడ్డి అనుచరులు చొప్ప కోటేశ్వరరెడ్డి చొప్ప వెంకట సుబ్బారెడ్డి దేవ్ శ్రీనివాసులు రెడ్డి వెలకచర్ల జయరామయ్య ముద్దా రమకాంత్ రెడ్డి లు చింత తోపు స్థలన్ని కబ్జా చేసి, అరటి పంట వేస్తున్నారు.అనంత సముద్రం గ్రామ ప్రజలు పుల్లంపేట తహసీల్దార్ కు విషయం తెలపగ, తహసీల్దార్ వెంటనే స్పందించి ఆర్ ఐ. అశ్వర్త్ కు సమాచారం ఇచ్చి కబ్జా స్థలన్ని అడ్డుకొని, కబ్జా స్థలంలో రెవిన్యూ నోటీస్ బోర్డు ని నాటమని చెప్పిన కాని, ఆర్ ఐ. కబ్జాదారుల దగ్గర తాంబూలం పుచ్చుకొని, తాళం వెస్తు నిర్లక్ష్యం గా ఉన్నాడు.తిరుపతి జిల్లా కలెక్టర్ మీరు స్పందించి కబ్జాదారుల నుండి చింత తోపు స్థలన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# వెంకన్న దర్శనానికి వెళ్ళేవారందరూ అనంతాళ్వార్ గునపాన్ని తప్పక దర్శించండి







నాయకులు దొంతు శివయ్య

వెంకన్న దర్శనానికి వెళ్ళేవారందరూ

అనంతాళ్వార్ గునపాన్ని తప్పక దర్శించండి

దీనికై మీరు చేయవలసిందల్లా మహాద్వార ప్రవేశం దగ్గర

తల పైకెత్తి కుడివైపున చూడడమే

1000 సంవత్సరాల క్రితం సాక్షాత్తూ వేంకటేశ్వర స్వామి వారి పైకి విసరబడి ఆయన గడ్డాన్ని గాయపరచిన గునపం ఇదే ఆ గాయానికి గుర్తుగా నిజానికి అనంతాళ్వార్ తనకు చేసిన సేవకు గుర్తుగా ఈ గునపాన్ని స్వామివారే అక్కడ వేలాడదీయమని చెప్పి, ప్రతి ఒక్కరు అనంతాళ్వార్ భక్తిని గుర్తుచేసుకునేలా నియమం పెట్టారు వెయ్యి సంవత్సరాల నుంచీ ఆ గునపం అలాగే అక్కడే వేలాడుతూనే ఉన్నది తిరుమలలో నివాసం ఏర్పాటు చేసుకున్న రెండవ వ్యక్తి అనంతాళ్వార్.. 1050 ప్రాంతంలో తన మేన మామగారైన తిరుమలనంబికి సహాయంగా తన శిష్యుడైన అనంతాళ్వార్‌ను రామానుజాచార్యుల వారు తిరుమలకు పంపారు నంబిగారు పూజలు,అభిషేకాలు/అర్చనలు,సేవలు వంటి కైంకర్యాలు నిర్వహిస్తే, అనంతాళ్వార్ పూలతోటలు/కొలనులు,చెరువులూ ఏర్పరచి తిరుమల అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేశారు నంబి కి స్వామివారు బోయపిల్లవాని రూపంలో దర్శనమిస్తే, అనంతాళ్వార్‌కు కొంటెపిల్లవాని రూపంలో ఒకసారి, అమ్మవారితో కలిసి కొత్త దంపతుల రూపంలో మరోసారి దర్శనమిచ్చారు నేడు తిరుమల మహా వైభవంగా వెలిగిపోతున్నదంటే దానికి మూలకారకులు ఈ ఇద్దరు తిరుమల నంబి, అనంతాళ్వార్ మహాపురుషులే ఇటువంటి తెలుసుకోవలసిన విషయాలు తిరుమలలో చాలానే ఉన్నాయి. రైల్వే కోడూరు నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు మరియు టీడీపీ పుల్లంపేట మండలం

# బద్వేల్ లో రాష్ట్ర ప్రభుత్వ ల రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలు







జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన కడప

డిసిసి బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేల్,జూన్16.అక్షర టైమ్స్:-** రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలు బద్వేల్ లోని నెల్లూరు రోడ్డు లో ఉన్న రాఘవేంద్ర గ్రాండ్ కల్యాణ మండపం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రము లో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలాగా నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం లో రాష్ట్రము అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు.రాఘవేంద్ర గ్రాండ్ కళ్యాణ మండపం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రజా ప్రతినిధులతో కలిసి కడప డిసిసి బ్యాంక్ ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ సందర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందిన ప్రజల విజయగాథలను ప్రతిబింబించిన వివిధ శాఖల ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు.నియోజకవర్గంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజాప్రతినిధులకు బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, ఆయా శాఖల అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరి ప్రసాద్ , బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్, బి.కోడూరు మండలం టీడీపీ అధ్యక్షులు రామచంద్రా రెడ్డి, బద్వేలు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ సుప్రజ ,బీజేపీ జిల్లా కార్యదర్శి కేవీ రమణ,ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ వేణుగోపాల్, సీమాంక్ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ భాష, బద్వేలు నియోజకవర్గం నాయకులు చెరుకూరి రవికుమార్,పామూరి బాలిరెడ్డి,కర్నాటి వెంకట రెడ్డి, బాదిరెడ్డి వీరారెడ్డి,ఇమామ్ హుస్సేన్, కొంకుల రాంబాబు, మాచుపల్లి లక్ష్మి దేవి, చెరుకూరి చెంద్రాయుడు, ఓ. రమణారెడ్డి, జనసేన నాయకులు ఈశ్వర్ రెడ్డి, సింగం శెట్టి వెంకట సుబ్బయ్య, బద్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: గుడిసె ఆది కృష్ణమ్మ







రాష్ట్ర అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం ముందంజ

విజయవత్సవ సభలో నేతలు


**ఆదోని,జూన్16.అక్షర టైమ్స్:-** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన పూర్తిచేసుకుని మూడవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గం లో ఘనంగా విజయవత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమా పత్తికొండ ఎమ్మెల్యే కె ఈ శ్యాం బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అధ్యక్షత వహిస్తూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువత ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం విశేష కృషి చేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథకంలో ముందుకు సాగుతుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తున్నారని ఆమె కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాలలో సానుకూల మార్పులు తీసుకొస్తున్నావని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుతో పాటు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కె.ఈ. శ్యాంబాబు చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ప్రజలకు మరింత చేరువ చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు ం కె .ఈ శ్యాంబాబు మాట్లాడుతూ, పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకొస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.వి ప్రసాద్ మండల అధ్యక్షులు మరియు గ్రామ అధ్యక్షులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# జూన్ 19 వ తేదీన నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**నంద్యాల,జూన్16.అక్షర టైమ్స్:-** ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో జూన్ 19 వ తేదీ , శుక్రవారం ఉదయం 9 గంటల నుండి శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల స్వామి వివేకానంద ఆడిటోరియం లో నంద్యాల జిల్లా స్థాయి అమెచ్యూర్ చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ అధ్యక్షులు, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ ఛైర్మన్ డాక్టర్. జి. రవికృష్ణ, కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 18 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్సైట్లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని నంద్యాల జిల్లా ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయి చదరంగా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఎంట్రీలు నమోదు చేసుకోవడానికి, ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

# మున్సిపల్ ప్రధాన ఉపాధ్యాయుడుగా సుధాకర్ బాధ్యతలు స్వీకారం



**ఆదోని,జూన్16.అక్షర టైమ్స్:-** ఆదోని మున్సిపల్ ప్రధాన ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ ఆదోని పట్టణ ప్రచార అధ్యక్షుడు పరిగెల నారాయణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి పూలమాలవేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పరిగెల నారాయణ మాట్లాడుతూ, విద్య రంగంలో సుధాకర్ కు ఉన్న అనుభవం, సేవ భావం విద్యార్థుల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. మున్సిపల్ పాఠశాల విద్య ప్రమాణాలు పెంపు, విద్యార్థుల సర్వతో ముఖభివృద్ధికి ఆయన సమర్థవంతంగా కృషి చేస్తారని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్య రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల లో విస్తృత తనిఖీ లు



**పోరుమామిళ్ల,జూన్16.అక్షర టైమ్స్:-** బద్వేలు మండలాల్లో లీగల్ మెట్రాలజీ శాఖ వారు ఈరోజు విస్తృతమైన తనిఖీలు నిర్వహించారు ఇందులో భాగంగా పత్తి తూకాలు వేస్తున్న ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్స్ ( కాటాలు ) చెక్ చేసి అందులో తేడాలు ఉండడం గమనించారు దీనిపైన కేసు నమోదు చేసి సీజ్ చేయడం జరిగింది అంతేకాకుండా ఎరువులు మరియు ఎలక్ట్రికల్ షాపు కిరాణా దుకాణం దుకాణాలలో కూడా తనిఖీలు నిర్వహించి మొత్తం ఐదు కేసులు నమోదు చేయడం జరిగింది ఈ ఇన్స్పెక్షన్స్ లో అసిస్టెంట్ కంట్రోలర్ గౌస్ బాషా రియల్ మెట్రో జీన్స్ పెట్టారు రమేష్ కుమార్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు వెరిఫికేషన్ చేయని కాటాలు వాడిన తూకాలు తక్కువగా ఇచ్చిన అధిక ధరలకు అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# సీనియర్ జర్నలిస్టు పాత్రికేయుడు పిచ్చుక హనుమంతు జన్మదిన వేడుకలు



**నంద్యాల,జూన్16.అక్షర టైమ్స్:-** పిచ్చుక హనుమంతు జన్మదిన వేడుకలు నిర్వహించిన సీనియర్ జర్నలిస్టు సీఎం నాగేంద్ర,ఘనంగా నంద్యాల పట్టణంలో జర్నలిస్టు కార్యాలయంలో జన్మదిన వేడుకలు,ప్రజా అంకితం జిల్లా స్టాఫర్, సీనియర్ జర్నలిస్టు హనుమంతరావు జన్మదిన వేడుకలను మంగళవారం నంద్యాల జర్నలిస్టుల కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టు సీఎం నాగేంద్ర ఆధ్వర్యంలో పాత్రికేయులు ఘనంగా పిచ్చుక హనుమంతు ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా నంద్యాల వాసి వ్యాపారవేత్త,సామాజికవేత్త గోళ్ళ రాజేష్ నంద్యాల సీనియర్ జర్నలిస్టు నూర్ భాషా ముఖ్యంగా పాల్గొని వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూర్ బాషా, ఎస్ఎండీ రఫీ, సి.ఎం. నాగేంద్ర, రామారావు, దస్తగిరి ,పెద్దన్న పుల్లయ్య, షాహీద్, కటారి కృష్ణ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు పిచ్చుక హనుమంతరావు జర్నలిజం రంగంలో ఎంతో కాలంగా నిబద్ధతతో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వార్తా సేకరణలో నిజాయితీ, ప్రజా సమస్యలపై స్పందించే తత్వం, యువ జర్నలిస్టులకు మార్గదర్శకత్వం వహించడం వంటి అంశాల్లో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, సమాజ అభ్యున్నతికి జర్నలిజాన్ని ఒక బాధ్యతగా భావిస్తూ పనిచేస్తున్న హనుమంతరావు మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని, భవిష్యత్తులో కూడా పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలు అందించాలని అభిలషించారు.

# అమర్నాథ్ గౌడ్ త్యాగం మరువలేనిది: ఎన్ఎండీ ఫిరోజ్




**నంద్యాల,జూన్16.అక్షర టైమ్స్:-** బాపట్ల జిల్లా ఉప్పలవారిపాలేనికి చెందిన 13 ఏళ్ల బాలుడు, ఉప్పాల అమర్నాథ్ గౌడ్ దారుణ హత్యకు గురై నేటితో మూడేళ్లు పూర్తయిన సందర్భంగా, నంద్యాల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో నంద్యాల పార్టీ కార్యాలయం నుంచి పద్మావతి నగర్ ఆర్చి వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ఏర్పాటుచేసిన అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ... తన సోదరిని వేధించిన వైసీపీ నాయకులను ధైర్యంగా ఎదిరించి, ప్రాణాలర్పించిన అమర్నాథ్ గౌడ్ త్యాగం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలపై ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉన్నారని, అప్పట్లో జరిగిన ప్రజా తీర్పు ద్వారా వైసీపీకి 11 సీట్లు ఇచ్చి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు . ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సాదిస్తోందని, ప్రజల మద్దతు ఎప్పుడూ అభివృద్ధి చేసే కూటమి ప్రభుత్వానికే ఉంటుందని తెలిపారు . అమర్నాథ్ గౌడ్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాలుడి త్యాగాన్ని ఎప్పటికీ మరువబోమని అన్నారు . ఈ నిరసన కార్యక్రమంలో జిల్లెల్ల శ్రీరాములు, రమణయ్య గౌడ్, గోవిందు నాయుడు, ఉప్పర సురేష్ కుమార్, రామచంద్రుడు, బుగ్గ రాముడు , మరాఠీ సూరి, పద్మ, నాగరత్నమ్మ, మధు సాయి, మంజుల సుబ్బరాయుడు, వడ్డే జనార్ధన్, మారుతి కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.